www.siridaily.com
తెలుగు దినపత్రిక
# సిరి
...People Voice
బుధవారం, డిసెంబర్ 11, 2024 | సంపుటి-1 సంచిక-1 పేజీలు - 4



## రాజీమార్గమే.. రాజమార్గం

- జాతీయ మెగా లోక్‌అదాలత్ ను విజయవంతం చేయాలి
- ఇరు వర్గాలు రాజీ కుదుర్చుకునేలా చూడాలి
- సైబర్ నేరాలలో హోల్డ్ చేయబడిన దబ్బు బాధితులకు అందించాలి
- అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరితగతిన చేధించాలి
- ఎస్‌హెచ్‌వోలతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ చెన్నూరి రూపేష్

4



# భూములు కాజేస్తే ఊరుకోం

- గిరిజనుల భూములను ఆక్రమించేందుకు బడాబాబుల కుట్రలు
- లగచర్ల ఘటనలా చేయవద్దు
- న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం
- వెలిమల మాజీ సర్పంచ్ మహిపాల్‌గౌడ్

3

ప్రభుత్వాలు మారితే
## తల్లులు మారాలా ?

- చేతి గుర్తు కోసమే విగ్రహాన్ని మార్చారు
- రజాకార్లను తలపిస్తున్న కాంగ్రెస్ పాలన
- మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



4



ఎద్దుల బండి.. కట్టెల మోపుతోనే సహవాసం

# పట్టెడన్నం కోసం పుట్టెడు దుఃఖంతో!

2

- మూతబడిన నిజాం దక్కన్ చక్కెర కర్మాగారం
- ఉపాధి కోల్పోయిన గిరిజనులు
- ఫ్యాక్టరీ ఎత్తివేతడంతో తగ్గిన చెరుకు సాగు విస్తీర్ణం
- ఉపాధి కోసం చెరుకు నరకడానికి నెలల తరబడి వలస
- చలిని సైతం లెక్కచేయకుండా బతుకుపోరాటం
- గిరిపుత్రుల కన్నీటి వ్యథ

- సంగారెడ్డి, (సిరిన్యూస్)

వానాకాలం నుండి చలికాలం వచ్చిందంటే పుట్టి పెరిగిన ప్రాంతాలను కాదని పట్టెడన్నం కోసం భారమైన హృదయంతో బయలుదేరుతారు... ఏ ఊరైనా ఇల్లు దాటని పరిస్థితి. ఊరు దాటని పరిస్థితి. కానీ గిరిజనులకు మాత్రం పుట్టి పెరిగిన ప్రాంతాలను దాటవలసిన పరిస్థితి. ఎద్దుల బండి.. కట్టెలమోపు పిల్లాపాపలు అందరూ కలిసి ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి తరలి వెళ్లి నెలల తరబడి చెరుకు కొట్టడానికి బయలుదేరుతారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని గిరిజనులు అధిక సంఖ్య ఉన్న ప్రాంతాల్లో నారాయణఖేడ్, నర్సాపూర్, మెదక్ నియోజక వర్గాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల నుంచి ఏటేటా వందలాది కుటుంబాలు తరలివేలుతూ దూర ప్రాంతాలకు పయనం అవుతున్నాయి. ఇప్పటికే గిరిజన తండాలలో 20 నుంచి 30 కుటుంబాల వరకు చెరుకు కొట్టడానికి పొట్ట చేత పట్టుకొని తరలి వెళ్లాయి. గిరిపుత్రుల కన్నీటి వ్యథపై సిరిన్యూస్ ప్రత్యేక కథనం..

ఓఎంఆర్ పద్ధతిలో
## గ్రూప్2 పరీక్ష

- పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- పరీక్షా సమయాలకు అనుగుణంగా ప్రత్యేక బస్సులు
- జిల్లాలో 41 పరీక్షా కేంద్రాలు
- 15,218 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అయ్యే అవకాశం
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

3



## స్థానిక ఎన్నికలకు ఏర్పాట్లు చేయండి

- 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం
- జిల్లాలో నూతనంగా 11 గ్రామ పంచాయతీలు
- జిల్లాలో మొత్తం 658 పంచాయతీలు
- ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష

4


## అభివృద్ధికి నిధులు కేటాయించండి

మంత్రి కోమటిరెడ్డిని కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్

2

- రహదారులను విస్తరిస్తాం
- మరమ్మత్తు పనులకు చేపడతాం
- రోడ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే జీఎంఆర్





## పేదలకు భరోసా సిఎంఆర్ఎఫ్

### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**హత్నూర, డిసెంబర్ 10(సిరిన్యూస్)** అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సిఎంఆర్ఎఫ్ భరోసాగా ఉంటుందని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని కొడిపాక గ్రామానికి చెందిన మల్లారెడ్డి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా రూ.60 వేలు విలువ గల చెక్కును మంగళవారం బాధితుడికి ఆమె చేతులు మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు, నర్సింహారెడ్డి, ఆగమయ్య, కృష్ణ, సాజిద్, సురేష్ గౌడ్ ఉన్నారు.



## వెంకటేశ్వరుని ఆలయం నిర్మించాలి

### తిరుపతిలో టిటిడి చైర్మన్‌ను కలిసిన మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట, డిసెంబర్ 10 (సిరిన్యూస్)** కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సిద్దిపేట లో కొలువు దిరనుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. మంగళవారం తిరుపతి వెళ్లిన హరీష్ రావు నూతనంగా ఏర్పాటు అయినా బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడుని కలసారు. సిద్దిపేట కోమటి చెరువు ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో తలపెట్టిన శ్రీ వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆలయ నిర్మాణం కొరకు సిద్దిపేట కోమటి చెరువు ప్రాంతంలో 5ఎకరాల 10 గుంటల స్థలాన్ని మంజూరు చేశామని, గతంలోనే టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, స్థపతి పర్యటించి ఆలయ నిర్మాణానికి అవసరం అయిన స్థలాన్ని పరిశీలించారని, దానికి అనుగుణంగా ఆలయ నిర్మాణ నమునా, డిజైన్స్ ను రూపొందించారని చైర్మన్ కి వివరించినట్లు తెలిపారు. వచ్చే బోర్డు మీటింగ్ లో సిద్దిపేట లో వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం కు ఆమోదం తెలిపి, మిరే ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపన కు ముఖ్యఅతిధిగా రావాల్సిందిగా కోరారు. అందుకు చైర్మన్ బి ఆర్ నాయుడు సానుకూలంగా స్పందించి వెంటనే చీఫ్ ఇంజనీర్ అధికారి, సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు చెప్పారు.

# పట్టెడన్నం కోసం పుట్టెడు దుఃఖంతో !

## ఎద్దుల బండి.. కట్టెల మోపుతోనే సహవాసం

- మూతబడిన నిజాం దక్కన్ చక్కెర కర్మాగారం
- ఉపాధి కోల్పోయిన గిరిజనులు
- ఫ్యాక్టరీ ఎత్తివేడంతో తగ్గిన చెరుకు సాగు విస్తీర్ణం
- ఉపాధి కోసం చెరుకు నరకడానికి నెలల తరబడి వలస
- చలిని సైతం లెక్కచేయకుండా బతుకుపోరాటం
- గిరిపుత్రుల కన్నీటి వ్యథ




**సంగారెడ్డి, డిసెంబర్ 10 (సిరి న్యూస్) :** నెలలు తరబడి రోజుల తరబడి చెరుకు కొట్టడం,పొద్దంతా కష్ట పడడం ఎద్దుల బండి మీద చెరుకును కట్టలుగా చేసి లారీల పైకి చేరుకును ఎత్తడం వంటి పనులు చేస్తుంటారు. శ్రమతో సంపాదించుకోవడం పరిపాటి. చెరుకు సమృద్ధిగా పండిన ప్రాంతాల్లో ఒకప్పుడు ఇక్కడ చేతినిండా పని దొరికేది.కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నిజాం దక్కన్ చక్కెర కర్మాగారం మూతపడడంతో ఈ ప్రాంతంలో చెరుకు రైతులు పూర్తిగా చెరుకు పంట వేయడం మానేశారు. గతంలో చెరుకు పంటను పండించిన రైతులు నిజాం దక్కన్ చక్కర కర్మాగారం పరిధిలోకి వచ్చే గ్రామాలను చెరుకు విస్తీర్ణం పెంచడం వల్ల గిరిజనులకు నెలలు తరబడి పని దొరికేది. చెరుకు నరకడమే కాదు ఫ్యాక్టరీల వద్ద చెరుకును నరకడం, బండి పైకి ఎత్తడం, జూల కొట్టి లారీపైకి ఎక్కించడం సంబంధించిన పనులు గిరిజనులు చేసుకునేవారు. అలా ఉపాధి పొందేవారు. ఒక్కొక్క సారి ఒక్కొక్క ఎద్దుల బండిమీద రెండు నుండి మూడు టన్నుల చెరుకును చెరుకు ఫ్యాక్టరీ తరలించే వారు.కానీ నిజాం దక్కన్ చక్కర కర్మాగారం మూతపడటం వల్ల చెరుకు విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోయింది.

### ఇదే వారి జీవనో పాధి..

ఉమ్మడి మెదక్ జిల్లాలో ముఖ్యంగా నారాయణఖేడ్, నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాల్లో చెరుకు నరకడానికి గిరి జనులు కష్టపడేవారు. పండించిన పంటను నరుకుతూ జీవనోపాధి పొందేవారు. మంజీరా పరివాహక ప్రాంతంలో చెరుకు పంట వేసిన రైతులు కూడా వీరికి కూలి పని ఇచ్చేవారు. దీంతో ఇక్కడే తమ ప్రాంతాల్లోని ఉపాధిని పొందుతూ కుటుంబాలకు తోడుగా నీడగా ఉంటూ ఉమ్మడి కుటుంబాలుగా జీవనం సాగిస్తూ వచ్చాయి. కానీ ఇక్కడ వీస్తీర్ణం తగ్గిపోవడం చెరుకు పంటలు వేయకపోవడం వల్ల దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది. 15 సంవత్సరాలుగా చెరుకు పంట విస్తీర్ణం తగ్గిపోవడంతో పాటు ఇదే చెరుకు కొట్టి జీవనం పొందే కూలీలకు పని దొరక్కుండా పోయింది.

### ఉపాధికోసం వలస..

ఉపాధి కోసం కామారెడ్డి వంటి ప్రాంతాలకు గిరిజనులు ఏటేటా తరలి పోక తప్పడం లేదు. కామారెడ్డి జిల్లాలోని అడుగూరు మరియు ఎల్లారెడ్డి,మాగి పరిధిలోని గాయత్రి చక్కర ఫ్యాక్టరీ, జహీరాబాదు ల తో పాటు ఇతర చక్కర కర్మాగారాలకు నెలల తరబడి వలస వెళుతున్నారు ఇప్పటికే క కొన్ని ఫ్యాక్టరీల్లోక్రషింగ్ మొదలు కావడంతో గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో 6 లక్షల టన్నుల క్రషింగ్ చేయాలని ఫ్యాక్టరీ యజమాన్యం నిర్దేశించి 8500 ఎకరాలు రైతులు పండిస్తున్నారు.గాయత్రి పరిధిలో ఉన్న చెరుకు తోటల వద్ద చెరుకును నరికి బండికి ఎత్తి లారీల నింపి గిరిజనులు అక్కడే గుడారాలను గుడిసెలను వేసుకొని చలికాలంలో తప్పని పరిస్థితుల్లో చెరుకును కొట్టడానికి ఒప్పుకున్నా మని ప్రతి సంవత్సరం తాము ఇదే విధంగా చలికాలంలో పని చేస్తూ ఉంటామని గిరిజన కుటుంబాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా జైరాబాద్ ప్రాంతంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని, చలన ఎండైనా పనిచేయడానికి తమకు తప్పదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబాలను గిరిజన తండాలలో వదిలేసి రావడం ఒక్కొక్క సారి వారు గుర్తుకొస్తే ఎంతో బాధ కలిగిస్తుందని వారు వాపోతున్నారు.



## అభివృద్ధికి నిధులు కేటాయించండి

### మంత్రి కోమటిరెడ్డిని కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు, డిసెంబర్ 10(సిరిన్యూస్)** పటాన్చెరు నియోజకవర్గంలో రహదారులను విస్తరించడంతోపాటు, మరమ్మత్తు పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం బంజారాహిల్స్ లోని మంత్రి నివాసంలో కలిసి, వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు రోడ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలు ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. దీంతో వివిధ కాలనీల ప్రజలు, ఈ ప్రాంతంలో ఉన్న ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు నిత్యం ప్రమాదాలబారిన పడుతున్నారని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా పటాన్ చెరు నుంచి శంకర్ పల్లి వరకు ఉన్న డబుల్ లైన్ రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాలని.. ఇందుకోసం 84 కోట్ల రూపాయలు కేటాయించాలని, పటాన్చెరు నుండి ఇంద్రేశం, పెద్ద కంజర్ల మీదుగా బేగంపేట వరకు రహదారి విస్తరణకు 56 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్ధన పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అతి త్వరలో రహదారుల అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులు, విస్తరణ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతుందని మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**వెల్దుర్తి, డిసెంబర్ 10(సిరిన్యూస్)** వెల్దుర్తి మండలం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగ ళ వారం ఆశ వర్కర్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం కమీషనరేట్ ముట్టడికి వెళ్లిన ఆశ వర్కర్లను పోలీసులు అక్రమంగా అరెస్టును నిరసిస్తూ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని అలాగే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం రూ.18 వేల వేతన సవరణ చేయాలని లేనిపక్షంలో ఆందోళన తీవ్ర స్థాయిలో చేస్తామని ప్రభుత్వాన్ని ఆశ వర్కర్లు హెచ్చరించారు.




## ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టు

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 10 (సిరి న్యూస్)** అసెంబ్లీ ముట్టడికి వెళ్ళ కుండా పలువురు ఆశా కార్యకర్తలను పెద్దశంకరంపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. కొద్ది సేపు వారిని ఠాణాలో ఉంచి పేర్లు నమోదు చేసుకుని స్వంత పూచికత్తుపై వదిలి పెట్టారు. హైదరాబాద్ లో ఆశ ల అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తంగా మారడంతో ముందు జాగ్రత్తగా పోలీసులు ఎక్కడికక్కడ వారిని అడ్డుకున్నారు.



# మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

- యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
- సంగారెడ్డి చెన్నూరి రూపేష్




**సంగారెడ్డి, డిసెంబర్ 10(సిరిన్యూస్)**
హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పోలీసు మహిళా అధికారులు, సిబ్బందికి మహిళల ఆరోగ్య సంబంధిత సమస్యలపై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. మహిళా శక్తి అన్ని రంగాలలో మగ వారితో సమానంగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ, కుటుంబ పరిస్థితుల రిత్యా పని ఒత్తిడికి లోనవుతూ మానసికంగా, శారీరకంగా వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడం జరుగుందని అన్నారు. ఇంట్లో మహిళా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని మహిళలు తమ ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యశోద హాస్పిటల్స్ డా..అనూష రావ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీ సమస్యలను డాక్టర్ తో షేర్ చేస్తూ.. వారి సలహాలు, సూచనలు పాటించాలని అన్నారు. అనంతరం డాక్టర్ అనూష రావు మాట్లాడుతూ పోలీసు శాఖ అంటేనే 24 గంటలు విధులు నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని, అయినప్పటికీ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యం అని గుర్తు చేస్తూ ఒత్తిడిని అదిగమించడానికి యోగా, వ్యాయామం, వంటివి చేయాలని అన్నారు. మనం పని చేస్తున్న ప్రాంతంలోని సహోద్యోగులతో సత్:సంబంధాలను కొనసాగించడం వలన ఆహ్లాదకర వాతావరణంలో విధులు నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, పోలీసు డాక్టర్ జ్యోతి, జిల్లా పోలీసు శాఖకు చెందిన మహిళా అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ మహిళ మృతి

**అందోల్, డిసెంబర్ 10(సిరిన్యూస్) :** బస్సు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే.. అందోల్ మండలంలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన ఎరుకల పెంటమ్మ(40) చిలప్ చేడ్ వెళ్లడానికి గ్రామంలోని బస్ స్టాప్‌లో నర్సాపూర్ డిపోకు చెందిన బస్సు ఎక్కే క్రమంలో డ్రైవర్ రవీందర్ బస్సు నడపడంతో ఆమె కింద పడగా బస్సు టైర్ కాలు పైనుంచి వెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా బుధవారం ఉదయం మృతి చెందింది. బావ ఎరుకల బీరప్ప పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జోగిపేట ఎస్ఐ పాండు తెలిపారు.



# ఓఎంఆర్ పద్ధతిలో గ్రూప్2 పరీక్ష

## అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి, డిసెంబర్ 10(సిరిన్యూస్)
గ్రూప్-2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లపై పోలీస్ , రెవెన్యూ ,మునిసిపల్ ,ఆరోగ్య శాఖ , పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు ఓఎంఆర్ షీట్ పద్ధతిలో నిర్వహించేందుకు 41 పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష నిర్వహణ కోసం 41 పరీక్ష కేంద్రాలను ఎనిమిది రూట్ లుగా విభజించినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్ లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్ల తో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లను చే సుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,15218 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు , డిసెంబర్ 16వ తారీకు ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం 5. 30 వరకు, నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు, ఈ పరీక్షలు ఓఎంఆర్ షీట్ పద్ధతిలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని, పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ టాయిలెట్స్, తాగునీటి వసతి , విద్యుత్ సరఫరాకు అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. సమావేశం లో ఈ అదనపు ఎస్పి సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారిని గాయత్రి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ నాయక్ , తాసిల్దార్ దేవదాస్, మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## దత్తాత్రేయ సన్నిదిలో ఎమ్మెల్యే

**హత్నూర, డిసెంబర్ 10 సిరి న్యూస్ :** హత్నూర మండలంలోని మాధుర గ్రామ శివారులో వెలసిన దత్తాచల క్షేత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే సునితా రెడ్డి సందర్శించారు. ఆలయ పాలకులు సభాపతి శర్మ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భక్తి గీతాలు ఆలపిస్తూ పాదయాత్రగా ఆలయంలోకి వెళ్తున్న పన్యాల, చౌటకూర్ గ్రామాల భక్త బృందంతో కలిసి భజన సంకీర్తనలు చేస్తూ దత్తాత్రేయున్ని దర్శించుకున్నారు. వారి వెంట మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు నర్సింహా రెడ్డి, దామోదర్ రెడ్డి, కిషోర్ ఉన్నారు.

# భూములు కాజేస్తే ఊరుకోం

## వెలిమల మాజీ సర్పంచ్ హిపాల్‌గౌడ్



**పటాన్‌చెరు, డిసెంబర్ 10(సిరిన్యూస్) :** పేద గిరిజనులు గత ఏడు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములను తప్పడు పత్రాలతో కొంతమంది బడాబాబులు ఆక్రమించేందుకు కుట్రలు చేస్తున్నారని వెలిమెల మాజీ సర్పంచ్ రాజ్యం మహిపాల్ గౌడ్ ఆరోపించారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల తండా వాసులతో మంగళవారం జరిగిన భూ బాధితుల సమావేశానికి ఆయన హాజరై గిరిజన కుటుంభాలకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు చేసిన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమంలో మహిపాల్ గౌడ్ మాట్లాడుతూ సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల సరిహద్దులో ఉన్న వెలిమెల తండా, కొండకల్ తండా వాసుల వ్యవసాయ భూములను విక్రమ్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి అనే పెత్తందారులు కాజేస్తున్నారని అన్నారు. 70 ఏళ్లకి ముందే పట్టాలు పొందిన తండా వాసులు తరతరాలుగా అక్కడ వ్యవసాయం చేసుకుంటున్నారని, ప్రస్తుతం వారిని భయభ్రాంతులకు గురి చేసి విలువైన స్థలాలను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. తండా ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని 60 ఎకరాలకు పైగా భూములను కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారని, గిరిజనుల స్మశానాలను సైతం కూకటివేళ్లతో పెకిలించి వేశారని ఆవేధన వ్యక్తం చేశారు. తండా ప్రజల భూముల ఆక్రమణలపై కోర్టులను ఆశ్రయించామని వారికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

### లగచర్ల ఘటన పునరావృతం కానియొద్దు :

పేద గిరిజనుల భూముల జోలికొస్తే మరో లఘచర్ల సంఘటన జరుతుందని గిరిజన సంక్షేమ సమాఖ్య స్టేట్ జనరల్ సెక్రటరీ శ్రీరాం నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తండా వాసుల భూములను ఆక్రమిస్తున్న దొరలకు అధికారులు, ప్రభుత్వ పెద్దల సహకారం ఉందని ఆయన ఆరోపించారు. గ్రీన్ మార్క్, అపర్ణ నిర్మాణ సంస్థల ముసుగులో పేదల భూములను కొల్లగొడుతన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అమాయక ప్రజలను ప్రలోభపెట్టి వేల కోట్ల భూ కుంభకోణాలకు పాల్పడుతున్నారని ఈ విషయంపై జాతీయ స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘాల నాయకులు అంజయ్య నాయక్, నారాయణ నాయక్, స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, అడ్వకేట్ క్రిష్ణ, రాజ్యం విశ్వేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### టీజీఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి, డిసెంబర్ 10(సిరిన్యూస్)** సంగారెడ్డి మెథడిస్ట్ చర్చిలో యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మరియు నియోజకవర్గ పాస్టర్లతో కూడిక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్, టీజీఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపక్ జాన్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి రాష్ట్రంతో పాటు జిల్లాలోని క్రిస్టియన్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం సభ్యులు మెథడిస్ట్ చర్చ్ సభ్యులతో కలిసి ముందస్తుగా క్రిస్మస్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షులు బిషప్, సత్యపాల్, నియోజకవర్గ అధ్యక్షులు సురేష్, యుసిఎఫ్ ప్రెసిడెంట్ రూబిన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మధు, జనరల్ సెక్రెటరీ సునీల్, జయ కుమార్, ట్రెజరర్ అబ్రహం, మెథడిస్ట్ చర్చి సభ్యులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా

**సంగారెడ్డి, డిసెంబర్ 10( సిరిన్యూస్ )** సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో గత ఐదు రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా మంగళవారం ఉపాధ్యాయ సంఘాలైన గెజిటెడ్ హెచ్ఎం ల అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరావు, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంజీవరావు, ప్రధాన కార్యదర్శి అనుముల రామచందర్, ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గయ్యలు మద్దతు తెలుపుతూ మీ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించేంతవరకు మా మద్దతు మీకు ఉంటుందని హామీ ఇచ్చారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని లేదంటే జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సమ్మె ఇంకా ఉధృతం చేస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగుల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వాలు మారితే తల్లులు మారాలా ?

- చేతి గుర్తు కోసమే విగ్రహాన్ని మార్చారు
- రజాకార్లను తలపిస్తున్న కాంగ్రెస్ పాలన
- మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



**మెదక్, డిసెంబర్ 10(సిరిన్యూస్)** రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినంత మాత్రాన తెలంగాణ తల్లి విగ్రహాలు మారాలా అంటూ బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్‌గౌడ్‌తో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి విషయంలో పోటీ పడాలి తప్ప విగ్రహాలు మార్చడంలో కాదన్నారు. 14 సంవత్సరాల తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన బతుకమ్మను తీసేసి కేవలం చెయ్యి గుర్తు కోసమే తెలంగాణ అస్తిత్వమైన బతుకమ్మ, కిరీటం తీసేసి విగ్రహాన్ని మార్చారన్నారు.తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన బతుకమ్మ ఆనవాలు లేకుండా చేశారని ఆరోపించారు. రజాకార్ల పాలన ఉద్యమ సమయంలో కూడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు.తెలంగాణ తల్లి దైవ స్వరూపినిగా, శక్తి స్వరూపిణిగా తీర్చిదిద్ది చర్చల తర్వాత.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆమోదం పొందిందన్నారు..చిన్న చిన్న గ్రామాలకు చెందిన వాళ్లు వివిధ సంఘాలకు చెందిన వాళ్లు చందాలు వేసుకుని తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకున్నారని స్పష్టం చేశారు. దేశంలో ఆలిని మార్చిన వారిని చూసాం కానీ తల్లిని మార్చిన వారిని చూడలేదన్నారు.దానికి తేరలేపింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి కోసం తీసుకొచ్చిన జీవో ను అంగీకరించడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. రాబోవు కాలంలో 14 సంవత్సరాల పాటు ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రజలు మమేకమై ఉంటారని చెప్పారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా కార్యకర్తలు , సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్డెక్కారని ఆరోపించారు.రైతులను నిండా ముంచుతూ ఇప్పటివరకు రైతుబంధు ఇవ్వలేదు అన్నారు.విగ్రహాలు మార్చడంలో ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలపై దృష్టి సారించి ప్రజలకు మేలు చేయాలని కోరారు. శాసనసభ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ఎండ కడతారన్నారు.తెలంగాణ తల్లి అంటే కేవలం ఒక పార్టీకి.. ఒక వ్యక్తికి.. సంస్థకు సంబంధించింది కాదు. మొత్తం సమస్త తెలంగాణ జాతిని జాగృత పరిచిన తల్లి తెలంగాణ తల్లి అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ కో కన్వీనర్లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, జుబేర్ అహ్మద్, కౌన్సిలర్ లు భిమరి కిషోర్, ఆర్కే శ్రీనివాస్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, నాయకులు ప్రభు రెడ్డి, మాయ. మల్లేశం, కిష్టయ్య,ఆంజనేయులు రాజు, సంగ. శ్రీకాంత్, సాంబశివ రావు, ఎలక్షన్ రెడ్డి, ప్రభాకర్, సాప. సాయిలు, యాదగిరి, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, మహమ్మద్, మోహన్ రాథోడ్, గట్టేష్,రుక్మాచారి, రంజిత్, కిరణ్, దశరథం, అమీర్, చాంద్ పాషా పాల్గొన్నారు.




# రాజీమార్గమే.. రాజమార్గం..

- ఎస్‌హెచ్‌వోలతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి, డిసెంబర్ 10(సిరిన్యూస్)** జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడమే కాకుండా రాజీమార్గంలో కేసులను మూసివేయాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీ నుండి 14వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ మెగా లోక్ అదాలత్ పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా నమోదైన, రాజీ పడదానికి అవకాశం ఉన్న కేసుల్లో రాజీ కుదిర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాల ద్వారా కోల్పోయిన, హోల్డ్ చేయబడిన డబ్బును తిరిగి బాధితులకు చేరే విధంగా సంబంధిత బ్యాంక్ అధికారులకు కోర్టు ద్వారా ఉత్తర్వులు అందించాలని సూచించారు. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవడానికి లోక్‌అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కాన్ఫరెన్సులో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావు, డీ4సీ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, డీఫోర్‌సీ ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణ, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేశ్, కోర్టు లైజనింగ్ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు చేయండి

- జిల్లాలో మొత్తం 658 పంచాయతీలు
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష

**సంగారెడ్డి, డిసెంబర్ 10(సిరిన్యూస్) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు సమావేశం నిర్వహించారు. ఒక పోలింగ్ కేంద్రాల్లో 650 మంది ఓటర్ల కంటే అధికంగా ఉంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ప్రస్తుతం 647 గ్రామ పంచాయతీలు ఉండగా నూతనంగా ఏర్పాటైన మరో 11 గ్రామపంచాయతీ కలుపుకొని మొత్తం 658 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే భవనాలు, ప్రభుత్వ భవనాలు ఉండేలా చూడాలని, ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేకుంటే ప్రైవేట్ భవనాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటరుకు రెండు కిలోమీటర్ల లోపు పోలింగ్ కేంద్రం ఉండేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం చేసిన ముసాయిదా దా పోలింగ్ స్టేషన్ లో జాబితా ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీ తెలియజేయాలని జిల్లా కలెక్టర్, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా రూపొందించిన ఈ నెల 7వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలను గ్రామపంచాయతీలో ముసాయిధ జాబితా ప్రచురించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం గ్రామపంచాయతీలు 658 మొత్తం వార్డు లు.5718.కుగాను.5732 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం పురుష ఓటర్లు 42362, స్త్రీ ఓటర్లు 427739, ఇతరులు 52 మంది మొత్తం ఓటర్ లు 851420 మంది తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ముసైదా ఓటర్ జాబితా రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 12వ తేదీన అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ఆయా మండలాల కు చెందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవోలు నిర్వహించే సమావేశం లో అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీ పరిష్కరించనున్న జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం అనంతరం 17వ తేదీన అన్ని మండలాలు గ్రామపంచాయతీలలో తుది జాబితా ప్రచురించనున్న తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిపిఓ సాయిబాబా, కమ్యూనిస్ట్ పార్టీ ఇండియా అహ్మద్ మాణిక్ , ఇండియా నేషనల్ కాంగ్రెస్ షేక్ తాహెర్ పాషా, మహమ్మద్ యాకుబ్ అలీ, మల్లికార్జున్ పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697789922**. E-Mail : **siridailynews@gmail.com**.